
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 20 జనవరి 2024




# ప్రభుత్వ భూములను నీటి వనరులను పరిరక్షించాలి

- అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి.
- బెల్ట్ షాపులు మూసి వేయించాలి.
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రభుత్వ భూములు, నీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ అన్నారు.శుక్రవారం మంత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల ప్రభుత్వ భూములు, నీటి వనరులు కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. అదే విధంగా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసుకుని, జిల్లాలో భూ కబ్జాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనుమతి లేని లేఅవుట్స్, నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇల్లీగల్ మైనింగ్ జరగకుండా గట్టినిఘా పెట్టాలని, అక్రమ మైనింగ్ కార్యకలాపాలన్నింటిని నివారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇల్లీగల్ మైనింగ్ పై తీవ్ర చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఇల్లీగల్ మైన్స్ ని ఎన్నింటిని మూసివేశారు, ఎన్ని కేసులు బుక్ చేశారు? ఎన్ని వాహనాలను సీజ్ చేశారు, తదితర వివరాలనివేదికను 15 రోజుల్లోగా అందించాలని మైనింగ్ ఏడికి సూచించారు.జిల్లాలో ఎక్కడ బెల్ట్ షాపులు ఉండరాదని,బెల్ట్ షాపులన్నింటిని మూసివేఇంచాలని ఎక్సైజ్ సూపరింటెం డెంట్ కు ఆదేశించారు.జిల్లాలోని ఎస్సీ,





ఎస్టీ, బీసీ ,మైనార్టీ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన వసతులకు సంబంధించి నివేదిక ఇచ్చినట్లయితే దృష్టి సారించి పరిష్కరిస్తామని మంత్రి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

వివరాలు 5లో

# యువ ఓటర్లపై... ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18 - 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా అంశాలపై దిశానిర్దేశం చేశారు.

వివరాలు 8లో

# సిఎస్ఆర్ నిధులపై... దృష్టి సారించాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులను సేకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్ తో కలిసి సి ఎస్ ఆర్ నిధుల సేకరణ పై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

వివరాలు 8లో

# గ్రామ పంచాయతీ అభివృద్ధి... ప్రణాళికలు తయారు చేయాలి

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ;స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో గురువారం ( జిపిడిపి ) గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయి లో గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి , గ్రామ ప్రజల భాగస్వామ్యం తో , గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామ సభల ద్వారా గ్రామ అబివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు.గ్రామ ప్రణాళికలు 3 విధానాల్లో గ్రామ ,మండల ,జిల్లా స్థాయి లో తయారు చేయాలన్నారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు జనవరి 27 లోపు తయారు చేసి జనవరి 31 వరకు గ్రామ్ స్వారాజ్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ లో పేదరికం, ఆరోగ్యం,పరిశుభ్రత,సుపరిపాలన , బాల బాలికల సంరక్షణ,మహిళ సాధికారత ల పై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.ప్రజలకు మిషన్ భగీరథ నీటి సమస్య రాకుండా చూడాలని, ఉపాధి హామీ పథకం లో పనులు మొదలు చేయాలని,కూలీలకు పని కల్పించాలని , ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్ ఉన్న



ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని, పెండింగ్ లో ఉన్న కూలీల డబ్బులు త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రమేష్, జడ్పీ సీఈఓ శైలేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబు,జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్ ,ఎంపిడిఓ లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో గుర్తుతెలియని శవం




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 18.1.2024 నాడు మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో సదాశివపేట నుండి సంగారెడ్డి వైపు వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన ఎం.ఈ.ఓ ఆఫీస్ కు ఆనుకొని ఉన్న కూరగాయల రేకుల షెడ్డులో ఒక గుర్తు తెలియని వ్యక్తి యొక్క మృతదేహము అతని వయసు సుమారు 65 సంవత్సరాలు ఎత్తు 5.5 లైట్ ఎరుపు రంగు గల నైట్ ప్యాంటు బూడిద కలర్ చొక్క ధరించి గడ్డం మీసాలు తల వెంట్రుకలు పెద్దగా పెరిగి పిచ్చివాడిలా ఉండి ఎడమ కాలు పాదములో గాయం అయ్యి పురుగులు పట్టి కుడికాలు పాదం ఉబ్బి నడుము బిరుదు భాగంలో పుండు అయ్యి శవం పక్కన దుప్పట్లు ఉండగా మృతుడు గత కొన్ని నెలల నుండి సదాశివపేట పట్టణంలో రోడ్డు వెంబడి ఉన్నటువంటి హోటల్లు నందు అడుక్కొని తింటూ ఎక్కడంటే అక్కడ పడుకుంటూ ఉండేవాడని గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగోలేక కాళ్లు ఉబ్బగా వాటికి బట్టలు చుట్టుకుని అటు ఇటు తిరిగినట్లుగా అతడు అనాథ అని గత కొన్ని నెలల నుండి పట్టణంలో పిచ్చివాడిగా భిక్షాటన చేసి అడుక్కుంటూ ఎక్కడంటే అక్కడి పండుకొని అనారోగ్యం పాలై చనిపోయినట్లుగా తెలియచున్నది ఇట్టి విషయంలో పులి రాకేష్ తండ్రి ప్రభుదాస్ వృత్తి సదాశివపేట పట్టణంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ యందు గవర్నమెంట్ టీచర్ ఇంటి నంబర్ 7-31 చందూరు గ్రామం మండలం, నల్గొండ జిల్లా ప్రస్తుతం సిద్దాపూర్ కాలనీ గారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది.

## తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల ఛైర్మన్‌గా బస్వరాజు శంకర్



కోహెడ మేజర్ న్యూస్ : శామీర్పేట్ లో జరిగిన రజక సంఘము సమావేశంలో లో రజక సంఘాల ఛైర్మన్ గా బస్వరాజు శంకర్ ని పార్టీ లకు అతీతం గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బస్వరాజు శంకర్ మాట్లాడుతూ రజక సంఘము హక్కులకై ,అభివృద్ధి కి కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అక్కరాజు శ్రీనివాస్,కొన్నే సంపత్,కుమారస్వామి,జయరాం,కోట్ల శ్రీనివాస్,దుబ్బాక రమేష్,పూసల సంపత్,పాలడుగుల కనకయ్య బస్వరాజు ముత్యం, కనక రాజు,సాగర్,బస్వరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటిన సూపర్వైజర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రాయికోడ్ లోని మొదటి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం నాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మితో పాటు పలువురు మొక్కలు నాటారు.బేటి పడావో,బేటి బచావో కార్యక్రమంలో భాగంగా ఆడబిడ్డల తల్లిదండ్రులతో కలిసి వారు మొక్కలు నాటారు. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కే సక్కుబాయి, పంచాయతీ కార్యదర్శి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు మరణాలపై సమీక్ష. -జిల్లా కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయము లోని చాంబరు లో శుక్రవారం మాతృ, శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కల్లెక్టరు రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరుగుటకు గల కారణాలపై విశ్లేషించారు. ఈరోజు సర్దన, చేగుంట, శివంపేట్ లలో ఉన్న కేసులపై రివ్యు చేసారు. మాతృ శిశు మరణాలకు గల కారణాలను, నివారణా చర్యలను సూచించారు. హైరిస్క్ ఉన్న కేసులను ప్రతి రోజు పరీక్షలకోసం జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న ప్రత్యేక వైద్య నిపుణుల దగ్గరికి ఆశా కార్యకర్తలు తీసుకెళ్ళాలి అని అన్నారు. వైద్య అధికారులు కేసులను జిల్లా హాస్పిటల్ కు రెఫర్ చేసినపుడు డాక్టర్ కి ఫోన్ లేదా మెసేజ్ రూపం లో పేషంట్ వివరాలు తెలియజేయాలన్నారు. అన్ని హై రిస్క్ కేసులు డెలివరీ అయ్యే వరకు సిబ్బంది సమన్వయము తో పని చేయాలని తెలిపారు. మాతృ, శిశు మరణాల రేటు తగ్గించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఎం హెచ్ ఓ చందూ నాయక్, విజయ నిర్మల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ రికార్డులు స్వాధీనం



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీలో అవినీతి, అక్రమాలు జరిగాయని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ప్రతినిధులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడం తో, తానను విచారణాధికారిగా నియమించి విచారణకు ఆదేశించారని, విచారణలో బాగంగా శుక్రవారం సంబంధిత గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దీనిపై విచారణ పూర్తి చేసి త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ విచారణకు గ్రామ సర్పంచ్ దేవయ్య , ఉప సర్పంచ్ దేవయ్య, పంచాయతీ కార్యదర్శి అర్షద్, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన గోదావరి అంజిరెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా ఈ రోజు వారి నివాసంలో గోదావరి అంజిరెడ్డి గారిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజుగారు వారితో పాటు ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాణిక్ రావు, అసంబ్లీ కన్వీనర్ రాములు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు పవన్, కౌన్సిలర్స్ మందుల నాగరాజు, వాసు, యువమోర్చ నాయకులు ఆదిత్య, ప్రవీణ్, గిరిధర్, సుధాకర్ మరియు పీఎంర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్ కుమార్, నాయకులు రాగం అనిల్ కుమార్, గుణాకర్, చిన్న, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్, భువన్, వెంకట్, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఇవ్వండి

## - మంత్రికి జర్నలిస్టుల వినతి పత్రం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గత పది ఏళ్లుగా సంగారెడ్డి లో మీడియా రంగం లో పనిచేస్తున్న తమకు గత బిఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి మొండి చేయి చూపిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయిన జెర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సంగారెడ్డి జెర్నలిస్టులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు . ఇందుకు స్పదించిన మంత్రి దామోదర మా ప్రభుత్వ హయాంలో జేర్నలిస్టులకు న్యాయం చేస్తమన్నారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా స్థానిక జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న విలేకరులు మంత్రిని కలిశారు . గత కొన్ని సంవత్సరాల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నామని తమకు ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఎలాంటి సంక్షేమ ఫలాలు అందలేవని గతంలో కొంతమందికి ఇచ్చి మిగతా వారికి అన్యాయం చేశారన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వంమిగిలిన వారికి కూడా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, మేఘరాజ్ నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, దండు ప్రభు, రవి, బాల్ రాజ్ , డేవిడ్ రాజ్, యాదగిరి, శరత్ బాబు, మహేష్ ,రాజు , ఫోటో జర్నలిస్ట్, ఆరిఫ్, మురళి పవన్ సాయి కృష్ణ సతీష్ పలువురు వీడియో జర్నలిస్టులు, పాల్గొన్నారు.

# మార్చి 3న జరిగే పార్టీ ప్రథమ వార్షికోత్సవం జయప్రదం చేద్దాం

● 6గ్యారెంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి ●ఆటో కార్మికుల సమస్యను పరిష్కరించాలి ● రైతు బంధు వెంటనే విడుదల చేయాలి ● కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలి ● వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శుక్రవారం రోజున వర్కర్స్ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం గ్రేటర్ హైదరాబాద్ కొత్తపేటలోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు కొప్పు యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వర్కర్స్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా ఆరు గారంటీలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో 1కోటి 25 లక్షల 84వేల 383 దరఖాస్తుల వివరాలను పొందుపరిచి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. వెంటనే రైతుల ఖాతాలో రైతుబంధువేసి రైతులని ఆదుకోవాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం శుభ పరిణామం, దీనివల్ల ఆటో కార్మికులు ఆర్థిక, ఇబ్బందులు పడుతున్నారని , వీరికి ప్రత్యామ్నాయం చూపుతూ ఆర్థికంగాఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం దక్కాలంటే రాహుల్ గాంధీచేసే న్యాయ యాత్రకుబదులు సామాజిక న్యాయాత్ర చేపడితే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కు మంచి పరిణామం ఉంటుందన్నారు. దేశంలో కుక్కలకు, నక్కలకు, చెట్లకు,చివరికి పందులకు లెక్కలు ఉంటాయి కానీ, కుల గణన ప్రకారం లెక్కలు లేకపోవడం దుర్మార్గమని,వెంటనే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ దేశంలో కుల గణన చేసి పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని, లేనిపక్షంలో బిజెపి పార్టీ రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పాండురంగ చారి తెలిపారు. మార్చి 3న జరిగే పార్టీ ప్రథమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలువుని చ్చారు. వర్కర్స్ పార్టీ లీగల్ అడ్వైజర్ తీగలపల్లి రంగాచారి మాట్లాడుతూ భారతరాజ్యాంగం సంపూర్ణంగా అమలు చేయాలని, అదేవిధంగా రాజ్యాంగాన్ని ప్రత్యేకంగా ఒక సబ్జెక్టు పెట్టి పాఠశాలలో బోధించే విధంగాకేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కృష్ణమాచారి, ఎస్.వి రాములు, రాగిరి రాములు, జి నాగరాజు, గోపిక,నాగలక్ష్మి, బి.పురుషోత్తం, కళావతి,లింగమూర్తి,కృష్ణమాచారి, స్వాతి, ప్రజానాట్యమండలి కన్వీనర్ ఆకారపు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ టాలెంట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థులను అభినందించిన ఏజియం సతీష్ - విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ : ప్రిన్సిపాల్ గోదాదేవి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:శ్రీ చైతన్య పాఠశాల నాగోల్ బ్రాంచ్ విద్యార్థులు తమ జాతీయ టాలెంట్‌ను మరొకసారి నిరూపించుకున్నారు. ఇటీవల జరిగిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్స్ పరీక్షలో తమ ప్రతిభను ప్రదర్శించి 188 మంది విద్యార్థులు రెండవ లెవల్ పరీక్షకు ఎంపికయ్యారు. ఎటిఎస్‌ఓ 13, ఇటిఎస్‌ఓ 43, జిటిఎస్‌ఓ 38, యంటిఎస్‌ఓ 53, ఎస్‌టిఎస్‌ఓ 41 ఈ విధంగా విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తు శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల ఏజియం సతీష్ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గోదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో నైపుణ్యం కనబరిచేలా విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆయా రంగాలలో ప్రతిభ చాటేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ అందించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య శ్రీ చైతన్యకే సొంతమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ



వెంకట్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, పాఠశాల డీన్ చైతన్య, ఏఓ క్రాంతి బాబు, సి ఇన్ చార్జ్ శ్రీధర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ నియామకం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ ను నియమించినట్లు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ వెల్లడించారు. బషీర్ బాగ్, సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్, కుత్బుల్లాపూర్ కు చెందిన రమేష్ మంజల్కర్ కు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా నియమిస్తూ, నియామక పత్రాన్ని గుంజ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడి ఉన్న వడ్డెర సామాజికవర్గం అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడేందుకు యువతకు ప్రాధాన్యం ఇచ్చి వారికీ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెరులను పూర్తిగా విస్మరించి, అభివృద్ధికి దూరం చేసిందని అన్నారు. కడు నిరుపేదలైన వడ్డెరలు ఆర్థికంగా వెనుకబాటు కారణంతో ఉన్నత చదవులకు దూరంగా అవుతున్నామన్నారు. బీసీ-ఏ నుంచి ఎస్టీ జాబితాలోకి మార్చడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి యువత పోరాటాలు నిర్వహించాలని గుంజ శ్రీనివాస్ కోరారు. రమేష్ మంజల్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా నియమించిన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ కు, నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు వి. తిరుమల దేవి, ప్రధాన కార్యదర్శి జి. రేణుక, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.వి. నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల మల్లేష్, నేతలు డి. రూప మహేశ్వరి, ఆర్. గిరిబాబు, ఈ. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్ ను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు శుక్రవారం చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అదే విధంగా రేయాన్ష్ ప్రాపర్టీస్ డైరీ, గోల్డ్ స్టోన్ స్కూల్ క్యాలెండర్లను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అర్కల అనంతస్వామి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సాయి యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, కార్యదర్శి సయ్యద్ అసదుల్ల, డైరెక్టర్లు జీతయ్య, డప్పు కృష్ణ, మోహన్ నాయక్, మహిపాల్ రెడ్డి, భీమ్ రెడ్డి, పార్టీ నాయకులు హన్మంతరావు, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్, ప్రదీప్ సింగ్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## ఆలయాలను సందర్శించిన ఏసీపీ వెంకటేశ్వరరావు



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. అయోధ్యలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్తర ఘట్టాని పురస్కరించుకొని ఈ నెల 22న స్థానికంగా పూజలు జరుగు శ్రీరాముని ఆలయాలను ఎస్ఆర్‌నగర్ ఏసీపి వై.వెంకటేశ్వర రావు శక్రవారం సందర్శించారు. ఈ మేరకు రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రతిభానగర్, కార్మికనగర్‌లో ఉన్న శ్రీ సీతారామ స్వామి ఆలయాల పరిసరాలను ఏసీపి పరిశీలించి టెంపుల్ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి అలాగే శోభాయాత్ర, ర్యాలీ నిర్వహించే క్రమంలో పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఆదేశించారు. అవకాశం ఉన్న మేరకు ఆలయం వద్ద సీసి కెమరాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేడుకల సందర్భంగా పోలీసులు భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టడడం జరుగుతందని తెలియజేస్తు పుకార్లను నమ్మకుండ సమస్య ఉత్పన్నం అయినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా వేడుకల్లో పాల్గొంటున్న వారికి మా సహకారం ఉంటుంది అలా కాకుండా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోరబండ పీఎస్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ భూపాల్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రమేష్ , శ్రీను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విజయ భండారు తాజా సాహిత్యం - విభాజిత కథా సంపుటిని రచయిత్రి శీలా సుభద్రాదేవి ఆవిష్కరించారు రవీంద్రభారతిలో.కవయిత్రి ఓల్గా /డాక్టర్ మామిడి హరి కృష్ణ /ఎండ్లూరి మానస /డాక్టర్ నందిగామ నిర్మల కథలను సమీక్షించి విజయ భండారిసాహిత్య సామాజిక సేవలను ప్రశంసించారు.విజయ కుటుంబ సభ్యులు మిత్రులు కవి చిత్రకారుడు జుగాష్ విలి హాజరయ్యారు. - ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్

# సాయి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పుష్ప నగేష్ మరియు కమిషనర్ సురేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీలో సమస్యలు తెలుసుకోవడానికి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్,శానిటేషన్ సూపెర్వైసోర్ వెంకటేశ్వర్ల,ఇంజనీరింగ్ ఏఈ ప్రభు,ఎలక్ట్రిసిటీ ఏఈ ప్రశాంత్ తో కలిసి పర్యటించి బస్తిదర్శన్ కార్యక్రమం నిర్వహించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .కాలనీ లో ప్రధానంగా ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించారు అని సీసీ రోడ్లు,డ్రైనేజీ లైన్ లు అన్ని వేయించారు అని,ఎదో కొద్దిపాటి సీసీ రోడ్ మాత్రం మిగిలి ఉంది అని,సుమారు 3 కోట్లతో నిర్మించిన తిమ్ పార్క్ లో వాచ్మెన్ లేక పార్క్ శుభ్రంగా ఉండడం లేదు అని కావున జిహెచ్ఎంసి ద్వారా పార్క్ లో వాచ్మెన్ ని పెట్టవలసినదిగా కార్పొరేటర్ పర్యటనలో కోరగా అక్కడ ఉన్న అధికారులకు వెంటనే వాచ్మెన్ ను ఏర్పాటు చెయ్యాలి అని ఆదేశించిన కార్పొరేటర్.అలాగే అక్కడ అక్కడ రోడ్లు గుంతులుగా మారాయి అని పాట్ హలీల్స్ ను మూయించాలి అని కాలనీ వాసులకు కోరగా వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులకు మూయించాలి అని ఆదేశించిన కార్పొరేటర్.అలాగే పాత కరెంటు స్థంబాలు చివరిదశలో ఉన్నాయి అని రేపోమాపో విరిగిపోయేటట్టు ఉనఉన్నాయి అని తెలుపగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులకు వెంటనే తొలగించి నూతన పోల్స్ వెయ్యాలి అని ఆదేశించిన కార్పొరేటర్.వారితో కాలనీ అధ్యక్షులు శంకర్ యాదవ్,రాజ్కుమార్,ప్రకాష్,గోవర్ధన్ రెడ్డి,కుమ్మరి సత్యనారాయణ,రాజు గౌడ్,వీరిశెట్టి,కాలనీ వాసులు.

# లక్ష్యం చేరుకునేలా నిధి రుణాల పంపిణీ



పెద్దశంకరంపేట: మేజర్ న్యూస్ : జిల్లాలో నిధి బ్యాంకు ద్వారా రుణం లక్ష్యం చేరుకునేలా మహిళలకు రుణాలు అందజేయనున్నట్లు ఆర్ఎం గంగారాం అన్నారు. శుక్రవారం శక్తి భవనంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. తీసుకున్న రుణాల్లో తిరిగి సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ ఏడాది రుణ లక్ష్యం రూ.78 కోట్లు ఉండగా ఇప్పటి వరకు రూ.39 కోట్లు అందజేశామని మార్చి నెలాఖరు వరకు లక్ష్యం పూర్తి చేసేలా రుణాల పంపిణీ చేపడతామన్నారు. నిధిలో రుణాల పొందిన మహిళా సభ్యులకు బీమా సదుపాయం ఉందని తెలిపారు. రుణ వాయిదాల చెల్లింపుల్లో జాప్యం లేకుండా ఉంటే మరిన్ని రుణాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం గోపాల్, సీసీలు నిరంజన్, యోహన్, సునీత, అకౌంటెంట్ సాయిరెడ్డి, స్వరూప, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఫౌజియా, ప్రధాన కార్యదర్శి సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ దళిత జర్నలిస్టులకు కేటాయించాలి

- అక్రిడిటేషన్ కమిటీలో దళిత జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పించాలి
- గత ప్రభుత్వం దళిత జర్నలిస్టులను విస్మరించింది
- డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన దళిత జర్నలిస్టుల రాష్ట్ర ప్రతినిధుల బృందం



రాయపోల్, మేజర్ న్యూస్: దళిత జర్నలిస్టుకు సముచిత స్థానం కల్పించాలని, గత ప్రభుత్వం దళిత జర్నలిస్టులను విస్మరించిందని, ప్రెస్ అకాడమీ చైర్మన్ దళిత జర్నలిస్టులకు ఇవ్వాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు అన్నారు. గురువారం హైదరాబాద్ లోని ప్రజాభవన్ (ప్రగతి భవన్) లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కును మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించిన అనంతరం, దళిత జర్నలిస్టుల ఫోరం డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టులను విస్మరించారని, మన ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి లో దళిత జర్నలిస్టుల ఫోరం తరపున, దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆయా శాఖల చైర్మన్లు, ముఖ్య ప్రజాప్రతినిధులకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఆత్మీయ సన్మానం ఉంటుందని అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్టంలో ఉన్న దళిత జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సన్మాన కార్యక్రమ కరపత్రాన్ని కూడా ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు, జగత్ ప్రకాష్, రత్న కుమార్, రాష్ట్ర నాయకులు పెద్దిగారి స్వామి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి యాదగిరి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, ఉపాధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అర్హత పరీక్షలో మండల యువకుడి ప్రతిభ



రాయపోల్, మేజర్ న్యూస : జాతీయస్థాయిలో ప్రతియేట యూజీసీ – ఏంటిఏ నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ లో మండల యువకుడు చెన్న రాజు అర్హత సాధించాడు. కాకతీయ యూనివర్సిటీ లో ఎమ్ ఏ తెలుగు అభ్యసించిన శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. దేశములో వివిధ యూనివర్సిటీ లకు చెందిన పీజీ స్థాయి విద్యార్థులు పోటీ పడే ఈ అర్హత పరీక్ష లో అర్హత సాధించడం ద్వారా పీహెచ్డీ అడ్మిషన్ పొందడం, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి అర్హులవుతారు. కాగా మండలానికి చెందిన యువకుడు జాతీయ స్థాయి అర్హత పరీక్ష లో ఉత్తిర్ణత సాధించడం పట్ల మండల ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు చెన్న రాజు కి అభినందనలు తెలిపారు.

# కేజీబీవీ పాఠశాల సందర్శన డి.అంజయ్య, మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని సిద్ధాపూర్ కాలనీలోని కస్తూరిబా బాలిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల రేజింతల్ పాఠశాలను ఈరోజు శుక్రవారం నాడు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ ఉందని తల్లిదండ్రులకు ఫోన్ చేసి విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని ప్రత్యేక అధికారిణి లతను మండల విద్యాధికారి డి అంజయ్య ఆదేశించడం జరిగింది. 10వ తరగతిలో 40 మంది విద్యార్థులకు గాను 7గురు మాత్రమే వున్నారన్నారు 100% హాజరు వుండెలా చూసుకోవాలని తెలుపడం జరిగింది. మధ్యాహ్న భోజనాని పరిశీలించడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన తెలుపడం జరిగింది అలాగే రేజింతల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లత, శైలజా,సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ :. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా రెండవసారి గడ్డం శ్రీనివాస్ ను నియమించిన పట్ల పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ ను నియమించడం పట్ల ప్రత్యేకంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ జిల్లాలో బిజెపి పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం



జగదేవపూర్, మేజర్ న్యూస్ : జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్, బస్వాపూర్ మరియు వట్టిపల్లి గ్రామాలలో యాసంగిలో వేసిన మిర్చి, బీన్సు , వరి, మొక్కజొన్న మరియు శనగ పంటలను శాస్త్రవేత్తలు శ్రీమతి డాక్టర్ ఎస్ శ్రీదేవి ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల, శ్రీ డాక్టర్ జె విజయ్, కోఆర్డినేటర్ మరియు హెడ్ , ఏరువాక కేంద్రం, తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నాల శ్రీమతి డాక్టర్ కె రమాదేవి మరియు శ్రీమతి డాక్టర్ ఏ సరిత లు సందర్శించి రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు 1. మిర్చి: తామర పురుగు ను నివారించడానికి పిప్రో నిల్-2 ఎంఎల్/ లీటర్ లేదా డిఫెంతీయురాన్ 1.25 ఐరుు/లీటర్ నీటికి అలాగే ఎర్ర నల్లి నివారణకు స్పైరోమెసిఫిన్ -1 ఎంఎల్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. 2. బీన్స్: ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బన్డిజం ప్లస్ మ్యాంకోజెబ్ పొడిని - 2.5 గ్రామ్ /లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. 3. మొక్క జొన్న : గడ్డి నివారణకు టెంబోట్రాయన్ ను 0.6 ఎంఎల్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. 4.శనగ : శనగపచ్చ పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ ను 0. గ్రామ్స్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. 5. వరి: నాట్లు వేసేటప్పుడు దుక్కిలో 14-35-14 అనే ఎరువును ఎకరానికి ఒక బస్తా వేసుకోవాలి. నాటిన 20 రోజులకు ఒకసారి కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4ఉ గుళికలను ఎకరానిక 7-8 కేజీ లను చల్లు కోవాలి అలాగే అంకురం ఏర్పడే దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50%చిఖ పొడిమందును 2 ఐరుులీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవడం వల్ల మోగి పురుగు/తెల్ల కాంకి రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కిరణ్, కృష్ణ మూర్తి మరియు రైతులు నరేష్, సత్యం, రాజిరెడ్డి, సత్తయ్య, కిష్టయ్య మరియు కనకయ్యలు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలను సక్రమంగా నిర్వహించాలి



పెద్దశంకరంపేట : మేజర్ న్యూస్ : రేషన్ దుకాణాలను డీలర్లు సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ గ్రేస్బయి సూచించారు. శుక్రవారం నిర్వహించిన డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డీలర్లు స్టాక్ రిజిష్టర్లను క్రమం తప్పకుండా నిర్వహించాలని, లబ్దిదారులకు సకాలంలో బియ్యం పంపిణీ చేసేలా దుకాణాలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. గోదాం నుంచి బియ్యం సరఫరాల వస్తున్న ఇబ్బందులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలనుఛ పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీటీ శ్రీనివాస్ ఆయా గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల పదవీకాలం రెండు సంవత్సరం పాటు పెంచాలి

- గ్రామ పంచాయతీ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- అర్బన్ రూరల్ సర్పంచ్ ల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం .



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్ : గ్రామ పంచాయితీలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించి, గ్రామాల సర్పంచుల పదవీకాలం ఇంకా రెండు సంవత్సరాల పాటు పొడగించాలని సిద్దిపేట అర్బన్ మరియు రూరల్ గ్రామాల సర్పంచులు అన్నారు. శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన తర్వాత వారు మాట్లాడుతూ తాము పదవులలోకి వచ్చిన తరువాత ఎనిమిది నెలల పాటు చెక్ పవర్ రాకుండా ఉన్నామని అదే విధంగా కరోనా సమయంలో రెండు సంవత్సరాల కాలం వృధాగా గడిచిపోయిందని సర్పంచులు అన్నారు. ఇన్చార్జులకు అప్పట్లో ఎట్లాగైతే సమయాన్ని పొడిగించారో తమకు కూడా ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మరో రెండు సంవత్సరాల కాలం పాటు పదవి కాల సమయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధిలకు ప్రభుత్వము నుండి త్వర త్వరగా బిల్లులు రాకపోవడంతో అప్పులు తీసుకువచ్చి పెట్టాల్సిన సందర్భం వచ్చిందని ప్రస్తుతానికి పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్, అర్బన్ గ్రామ ల సర్పంచ్లు రవీందర్ గౌడ్, ఎల్లుపల్లి సర్పంచ్ జయశ్రీ రమేష్ తడకపల్లి సర్పంచ్ మంగ భాస్కర్ ,పోన్నాల సర్పంచ్ రేణుక శ్రీనివాస్, మందపల్లి సర్పంచ్ రాజయ్య, పుల్లూరు గ్రామ సర్పంచ్ నరేశ్ గౌడ్, మల్లయ్య,వీణ దశరథం, సదాశివరెడ్డి, పంజా భాగ్యలక్ష్మి బాలయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో కేపీఆర్ సేన క్యాలండర్ డైరీ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ భవన్ లో జరిగిన పార్లమెంటరీ సమావేశాల సందర్భంగా భవన్ లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం కేపీఆర్ సేన క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక జడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ అస యాదగిరి, బి ఆర్ ఎస్ నాయకులు బాలకృష్ణ కిషన్ బట్టు ఎల్లం భూమిరెడ్డి సంజీవరెడ్డి మూర్తి శ్రీనివాస్ రెడ్డి బండి రాజు శ్రీరాములు నంద్యాల శ్రీకాంత్, తోగుట.రామిరెడ్డి. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో జరిగిన అవినీతిపై చర్యలుతీసుకోవాలి

## - యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా గ్రంథాలయంలో జరిగిన అవినీతిపై నిజ నిర్ధారణ కోసం తక్షణమే ఒక కమిటీని వేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజు వీర్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో కొన్ని సంవత్సరాలుగా అక్కడ అవినీతి జరుగుతుందన్న విషయం మా దృష్టికి రావడం జరిగిందన్నారు. ప్రదానంగా అక్కడ అనధికారికంగా ఒక అకౌంటెంటును నియమించుకొని, అనేక అక్రమాలకు పాల్పడ్డారని అలాగే మధ్యాహ్న భోజన పథకంలో ఎక్కువ మంది విద్యార్థులు భోజనం చేసినట్టు బిల్లులు తయారు చేయడం, ఫర్నిచర్ మరియు పుస్తకాల కొనుగోలు విషయంలో అక్రమాలు, నీటి శుద్ధికారణ కేంద్రాన్ని అందులో ప్రారంభించినప్పటికి, ప్రతి నెల వేల రూపాయల ఖర్చు చేసినట్టు బిల్లులు తయారు చేయడం, జిల్లా గ్రంథాలయ సంస్థ మరియు జిల్లా కేంద్ర గ్రంథాలయం వేరు వేరు స్టేషనరీ మరియు పత్రికల బిల్లులు తయారు చేయడం, కలెక్టర్ ద్వారా రిక్రూట్మెంట్ అయ్యే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రోస్టర్ ఆఫ్ పాయింట్ పాటించకుండా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగాలు ఇవ్వడం లాంటి ఎన్నో అక్రమాలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. కాబట్టి ఈ అవినీతి, అక్రమాల మీద తక్షణమే ఒక కమిటీని వేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చెల్లి రవి, రాగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను నీటి వనరులను... పరిరక్షించాలి

మొదటిపేజీ తరువాయి...

జిల్లాలో ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ప్రతిపాదనలు పెట్టాలని డిపిఓ కు సూచించారు. విద్యాశాఖ, ఇంటర్మీడియట్ శాఖ ఇలా అధికారులతో సమీక్షిస్తూ పాఠశాలలు,కాలేజీల్లో వసతులు, సిబ్బంది, భవనాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ, ఉద్యాన, చెక్కర, పౌరసరఫరాలు,సహకార శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక, ఫిషరీస్, ఎస్సీ కార్పొరేషన్, మైనార్టీ శాఖలపై సమీక్షించారు. రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలుగాకుండా ఆయా శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. వాణి కాలేజీ బ్లాక్ ఒకటి త్వరగా స్వాధీనం చేయాలని సంబంధిత ఏజెన్సీని కోరినా పూర్తిచేసి ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా, మంత్రి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను పనుల పురోగతిపై ఆరా తీయగా, చివరి దశలో ఉన్నదనీ త్వరలో ఇస్తామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని, విద్యా, వైద్యం ఆరోగ్యానికి ప్రాధాన్య నిస్తున్నదన్నా రు. అధికారులు అందరూ పేద ప్రజల సంక్షేమానికి, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్ఓ, ఆర్డీవోలు పాల్గొన్నారు.

# హోమో సెక్స్‌కు బానిసై వేధిస్తున్న నా భర్తను కఠినంగా శిక్షించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ యువకులను మాయ మాటలతో లోబర్చుకుని హోమో సెక్స్ కు పాల్పడుతున్న వైద్యుడు డాక్టర్ జవ్వాద్ అలి ఖాజాపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని వైద్యుని భార్య అంజుమ్ బేగం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, మౌలాలికి చెందిన బాధితు రాలు అంజుమ్ బేగం మీడియా సమావే శంలో మాట్లాడారు. మౌలాలి, హెచ్ బి కాలనీకి చెందిన డాక్టర్ జవ్వాద్ అలి ఖాజాతో తనకు 2014లో వివాహం జరిగిందని, తమకు ఇద్దరూ పిల్లలు ఉన్నారని ఆమె తెలిపారు. వివాహ సమ యంలో తమ తల్లిదండ్రులు జవ్వాద్ కు కట్నకానుకల కింద 25 లక్షల నగదు, 30 తులాల బంగారం ఇవ్వడం జరిగిందన్నారు. అంతలోనే తమ అత్తింటివారు వుట్టింటి నుంచి అధిక కట్నం తీసుకురావాలని వేదింపులకు గురిచేశారని, అయినప్పటికి తన వైవాహిక జీవితం, పిల్లల భవిష్యత్తు కోసం అన్ని వేదింపులు భరించానని ఆమె కన్నీటి పర్యాంతమయ్యారు. 2023 ఫిబ్రవరి 20న తన భర్త ఇంట్లో సిసి కెమెరాలను ఆపివేసి పారిపోయాడని, దీంతో తమ ఇంటిపై అంతస్తులో అద్దెకు ఉంటున్న విష్ణువర్ధన్ రెడ్డి అనే విద్యార్థి తన భర్త గురించి అడగడం జరిగిందని, ఒక గంట తరువాత ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో పాటు సుసైడ్ లేఖలో జావ్వాద్ తనని లైంగికంగా వేధింవులకు పాల్పడ్డారని పేర్కొనడం జరిగిందన్నారు. దీంతో కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జవ్వాద్ తనకు ఉన్న పరిచయాలతో పోలీసులతో కుమ్ముక్కైయి పరారయ్యారని ఆమె ఆరోపించారు. తెలంగాణ నుంచి పారిపోయి ప్రస్తుతం హర్యానాలో డాక్టర్ వృఎత్తి నిర్వహిస్తూ...అక్కడ కూడా వైద్యం పేరుతో యువకులను బ్లాక్ మెయిల్ చేస్తు హోమో సెక్స్ చేస్తున్నాడని ఆరోపించారు. వైద్య వృఎత్తిలో ఉంటూ యువతను లక్ష్యంగా పెట్టుకుని హోమో సెక్స్ కు పాల్పడుతున్న జవ్వాద్ పై ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించి తనకు, తన ఇద్దరు పిల్లలకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

# కోర్కెలు తీర్చే కొంగు బంగారు తల్లి శ్రీ చిత్తారమ్మ తల్లి : కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమ్మవారు అభయహస్తంతో చిరునవ్వు చిందిస్తూ అందరినీ ఆశీర్వదిస్తుంది. అమ్మ చల్లనిచూవు తమపై పడాలని లక్షలాది మంది భక్తులు శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుంటారు.. తమ కోర్కెలు తీర్చే కొంగుబంగారంలా శ్రీ చిత్తారమ్మ తల్లిని కొలుస్తుంటారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం గాజులరామారం శ్రీ చిత్తారమ్మ తల్లి జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శిం చుకొని, పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పి ంచారు. ఆలయ అర్చకు లు శ్రీశైలం గౌడ్ కు వేదమంత్రాలతో ఆశీర్వ చనాలు అందజే శారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బు ల్లాపూర్ ప్రజల ఇలవే ల్పుగా భావించే శ్రీ చిత్తా రమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రతి ఏటా జరిగే అమ్మవారి జాతరకు ఈ ఏడాది కూడా ప్రజలంతా తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు ఓక్యులర్ ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్'ప్రారంభం

## - గ్రాన్యూల్స్ ఇండియా సహకారంతో.. - కంటి వ్యాధుల అధ్యయనమే లక్ష్యం



హైదరాబాద్, జనవరి 19, 2024: కంటి వ్యాధుల్ను అధ్యయనం చేయడమే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కల్లం అంజిరెడ్డి క్యాంపస్‌లో 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు ఓక్యులర్ ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్' ని ఇటీవల ప్రారంభించారు. ఈ సెంటర్గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేశారు. దివంగత డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ మాజీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ప్రముఖ సర్జన్. ఆయన గౌరవార్థం ఈ అత్యాధునిక కేంద్రం ఏర్పాటైంది. భారతదేశంలోని నేత్ర ఔషధ పరిశోధనను విప్లవాత్మకంగా మార్చడానికి ఈ కేంద్రం సిద్ధంగా ఉంది. ఈ కేంద్రం కంటి వ్యాధుల సమస్యలను లోతుగా పరిశోధన చేయనుంది. వ్యాధి కారకాలతో ఔషధ పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం (వ్యాధులు కలిగించే సూక్ష్మజీవులు), వ్యక్తిగత కంటి సంరక్షణ చికిత్సలో మార్గదర్శకత్వం వహించనుంది. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఓక్యులర్ ఫార్మకాలజీ రీసెర్చ్ హెడ్ డాక్టర్ సంహితా రాయ్మాట్లాడుతూ ఓక్యులర్ ఫార్మాకోలాజికల్ రీసెర్చ్‌లో వురోగతిని వేగవంతం చేయడంలో ఈ కేంద్రం సహాయపడుతుందని చెప్పారు. చికిత్సా ప్రభావాలను అర్థం చేసుకోవడం, శుద్ధి చేయడం, కొత్త ఔషధాలను రూపొందించడం ఈ కేంద్రం లక్ష్యాలు అన్నారు. రేపటి తరం శాస్త్రవేత్తలకు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు విద్య, శిక్షణ ఇవ్వడానికి దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా దేవి చిగురుపాటిమాట్లాడుతూ కంటి సంరక్షణలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ చేస్తున్న నిర్విరామ కృఎషిని అభినందించారు. ఈ ఔషధ పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడం, మద్దతు ఇవ్వడం ద్వారా.. ఔషధాల పరిశోధనలోనూ ఆవిష్కరణలోనూ సహకరిస్తు న్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు నేత్ర ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్' ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ తో పరిశోధన లక్ష్యంతో అనుసంధాని ంచబడిందని తెలిపారు. కంటి సంరక్షణ డ్రగ్ డెలివరీలో మార్గనిర్దేశం చేసేందుకు పరిశోధనా కేంద్రం ప్రత్యేకంగా ఉందన్నారు. కంటి ఫార్మకో లాజికల్ పరిశోధనలో ఉజ్వల భవిష్యత్తు వైపు ఇది ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. ఈ కేంద్రంలోని ఆవిష్కరణలు కంటి సంరక్షణను మనం ఎలా చేరుకుంటామో రూపొందిస్తుందని చెప్పారు.

# పలు బస్తీలలో కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పర్యటన

## త్వరలో సమస్యలు పరిష్కారామవుతాయని వెల్లడి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. ప్రజలు ఎదుర్కుంటున్న వాటర్, సివరేజ్, రోడ్లు, విద్యూత్ తదితర సమస్యలకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటానని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి స్పష్టం చేశారు. తన కార్యాలయానికి అందుతున్న ఫిర్యాదులపై స్పందిస్తు సంబంధిత శాఖల అధికారులతో కలిసి సీఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్, ఆరోగ్యనగర్, ఇందిరానగర్ ఫేజ్ –2 బస్తీలలో శుక్రవారం పర్యటించి సమస్యలను పరిశీలించిన అనంతరం అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారు. స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ తమ తమ బస్తీలో నెలకొన్న సమస్యలను సీఎన్.రెడ్డికి వివరించారు. పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అక్కడే ఉన్న అధికారలతో ఆయన చర్చించి చిన్నచిన్న సమస్యలు ఉన్న చోట సత్వర చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఇతర సమస్యలపై ఉన్నతధికారులతో చర్చించి త్వరగా పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎన్.రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యూత్ శాఖ ఏఈ భరత్, జీహెచ్ఎంసీ వర్క్స్ ఇన్స్‌పెక్టర్ వణిధర్, వాటర్‌వర్క్స్ అధికారి కిరణ్, బస్తీ నాయకులు, పార్టీ నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెట్ల కొమ్మలను కత్తిరించడం వల్ల నేడు అలీప్ ఎస్ఎస్ నుండి 11కేవీ మధురానగర్ ఫీడర్ ఫీడింగ్ 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు సూపర్ మార్కెట్ ప్రాంతం, అంబా భవానీ హోటల్ ప్రాంతం, రిలయన్స్ ట్రెండ్స్ ప్రాంతం, కాకతీయ కొండల ప్రాంతాలలో విద్యుత్ నిలిపోవడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ప్రగతి నగర్ విద్యుత్ అధికారి ఏఈ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి మహేష్ కుమార్‌ని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ , ఎమ్మెల్సీ అభ్యర్థి మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది

## ఖద్రియాత్ డాక్టర్ రిజ్వాన్ పాష



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్‌కు చెందిన ఫరీద్ స్థానికంగా జీపీ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఏర్పాటు చేసుకున్న షోరూమును ఖద్రీయాత్ డా. సయ్యద్ రిజ్వాన్ పాష ఖాద్రి కిబ్ల చేతుల మీదుగ శక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషన్, ప్లంబర్ , పేయింటింగ్ ఆర్టిస్ట్ లాంటి పలు టెక్నికల్ పనులు చేస్తున్న వారు ప్రస్తుత పరిస్థితిలో అందుబాటులో ఉండడం ప్రతీ కుటుంబానికి ఎంతో ఊరటను కల్గిస్తుందని తెలియజేస్తు ఫరీద్‌ను అభినందించారు. అనంతరం ఆహుతులను ఘనంగా సాన్మనించి ఫరీద్ తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకుడు మహ్మద్ ఘని, మహ్మద్ అన్వర్, యండి. మోయిజ్, సికందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20, 21న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈ నెల 20 ,21 వ తేదీ శని ,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో గురువారం ఎంపిడివో లు ,మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జనవరి 20,21 తేదీలో శని,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం గురించి గ్రామాలలో చాటింపు వేసి ప్రచారం చేయాలన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ , లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ,గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.1 జనవరి,2024 కు 18 సం: నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి అని, సరైన గుర్తింపు కార్డ్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు.ఓటరు గా నమోదు చేసుకున్నవారు చిరునామా మార్పు,ఫోటో మార్పులు - చేర్పులు చేసుకోవచ్చు అని, మరణించిన వారి వివరాలు రికార్డ్ చేయాలన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం లో ఫామ్ 6,7,8 లు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారు దగ్గరలోని ఎమ్మార్వో , ఆర్డీఓ కార్యాలయ లో కూడా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఓటరు గా నమోదు కావడానికి ఇదే చివరి అవకాశం కావున, జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ను వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ రమేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, ఎంపిడిఓ లు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యువ ఓటర్లపై... ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

*మొదటిపేజీ తరువాయి...*

వీ.సీ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై సూచనలు చేశారు. ఈ నెల 20 , 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న యువతీ, యువకులందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిర్ణీత 6 , 7 , 8 దరఖాస్తుఫారాలతో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు ముసాయిదా జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే, వాటిని సరిచేసుకునేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,డి ఆర్ ఓ,ఆర్డీఓ లు,తదితరులు పాల్గొన్నారు.

# హరిత హారం లక్ష్యాలను పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణకు హరితహారం క్రింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాదించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం



కలెక్టరేట్ కార్యలయం లోని సమావేశ మందిరంలో హారీతహారం కార్యక్రమంపై జిల్లా అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 , 2026 వార్షిక సంవత్సరాలలో వివిధ శాఖల ద్వారా మొక్కలు నాటుటకు లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుగుసాగాలని కోరారు. అధికారులు లక్ష్యం సాధించాలనే తపనతో కాకుండా మనస్సు పెట్టి నాటిన ప్రతి మొక్క పాడవకుండా జీవించేలా చూడాలని, ఔషధ మొక్కలు, నీడ నిచ్చే మొక్కలు, పూల మొక్కలు, రహదారుల వెంట పెద్ద మొక్కలు నాటాలని అన్నారు.2024 సంవత్సరంలో 27 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, కాగా 2025 సంవత్సరంలో 25 లక్షల మొక్కలు నాటుటకు కార్యాచరణ రూపొందించామని, అదేవిధంగా 2026 నాటికి 25 లక్షల మొక్కలు నాటుటకు ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో నీటిపారుదల క్రింద బండ్ ప్లాంటేషన్, అటవీ శాఖ పరిధిలో బ్లాక్ ప్లాంటేషన్, గ్రామ పంచాయతీలు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంస్థలలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలన్నారు. ప్రధానంగా కరివేపాకు, మునగ, ఉసిరి, చింత, వెలగ వంటి మొక్కలతో పాటు తులసి, అలవీరా, రణపాల వంటి ఔషధ మొక్కలు నాటాలని కోతులు దరిచేరవని అన్నారు. కోతులు బయట సంచరించకుండా అటవీ లోపల పండ్ల మొక్కలు నాటాలని అన్నారు. యెన్.ఆర్.జి.ఎస్. క్రింద రైతులు పండ్ల మొక్కలు నాటేలా ప్రోత్సహించాలని, , ఆయిల్ ఫార్మ్ ను ప్రోత్సహించాలన్నారు. పశువులకు గడ్డి కొరకు ప్లాంటేషన్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీలలో అంతర్గత, బహిర్గత రహదారుల వెంట, మునిసిపల్ ప్రాంతాలలో మీడియన్ లో పెద్ద మొక్కలతో పాటు అందమైన పూల మొక్కలు నాటాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్లతో పాటు మునగ చెట్లు నాటాలన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డు, క్వారీలు, ఆర్టీసీ, ట్రాన్స్కో, ఆర్టీఓ తదితర అన్ని కార్యాలయాల వద్ద పద్ధతి ప్రకారం మొక్కలు నాటాలన్నారు. చెట్లు కొట్టిన, తొలగించిన వారిపై తగు చర్యలు తీసుకుంటమన్నరు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్ , జడ్పీ సీఈఓ శైలేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ,ఎంపిడిఓ లు ,మున్సిపల్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులపై... దృష్టి సారించాలి

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లా అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులు వినియోగించేలా చూడాలన్నారు. సి ఎస్ ఆర్ నిధులను విద్యా, వైద్య సదుపాయాల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా హాస్టల్స్ ,ఆసుపత్రులు, అదనపు తరగతి గదులు, విద్యాసంస్థలు ఆస్పత్రులలో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కోసం వినియోగించేలా చూడాలన్నారు. జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సి ఎస్ ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటివరకు ఇచ్చినవి, ఇంకాఇవ్వాల్సిన బకాయలపై దృష్టి సారించాలన్నారు.ఆయా నిధులతో గుర్తించిన పనులను చేయాలని లేదా జిల్లా యంత్రాంగం చేసేలా సహకరించేలా పరిశ్రమల యాజమాన్యాలకు సూచించాలన్నారు.

సి ఎస్ ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా పరిశ్రమ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చేలా క్లస్టర్ ఇన్చార్జీ అధికారులు చైతన్య పరచాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జిఎం, ఎక్సైజ్, కార్మిక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులు,సిపిఓ, తదితరులు పాల్గొన్నారు.

